గోగులమ్మ సన్నిధిలో హోంమంత్రి

విశాలాంధ్ర-కోవూరు: చాగల్లు మండలం ఊనగట్లలో కొలువైన గ్రామ దేవత శ్రీ గోగులమ్మ తల్లిని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత శనివారం దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ మట్టా వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో హెూంమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గోగులమ్మ తల్లికి హోంమంత్రి ప్రత్యేక పూజలు చేసి, దర్శనం చేసుకున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఊనగట్ల గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-చాగల్లు: మండల కేంద్రం చాగల్లు శాఖ గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని గ్రంథ పాలకులు గద్దె శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం విద్యార్థులకు తెలుగు వ్యాకరణం బోధన, నీతి కథలు బోధించడమైనది. అనంతరం విద్యార్థులకు చదరంగం, క్యారమ్స్ ఆడించడమైనది. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఏవీఎన్ శాస్త్రి, విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి దుబాయ్‌లో ఘన స్వాగతం

విశాలాంధ్ర-చాగల్లు: టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామా రావు శత జయంతి వేడుకలు దుబాయ్‌లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కార్యక్రమానికి కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జవహర్ రాజమండ్రి నుంచి విమానంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు శనివారం దుబాయ్‌లో చాగల్లు గ్రామానికి చెందిన ఎన్నారై, టీడీపీ నాయకులు పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

నాటు సారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-చాగల్లు: మండల కేంద్రం చాగల్లు గ్రామంలో కొవ్వూరు ఎస్ఇబి వారు శనివారం చేసిన దాడులలో గ్రామానికి చెందిన కేతా తాతారావు నాటుసారా విక్రయిస్తుండగా పట్టుబడినట్లు కొవ్వూరు ఎస్ఇబి సీఐ యుటి.వి వి సత్యనారాయణ తెలిపారు. అతని వద్ద నుండి నాలుగు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు సిఐ సత్యనారాయణ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఇబి ఎస్సై, స్టేషన్ సిబ్బంది, వీఆర్వో శేషు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-అనపర్తి: మండుతున్న ఎండలతో అల్లాడిపోతున్న పాద చారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు భగవాన్ వెంకయ్య స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. శనివారం స్థానిక పాత ఊరిలోని గొలుగూరి బాపరాజు రామాలయం వద్ద గొలుగూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి సేవా సమితి సభ్యులు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ జరిగింది. రెడ్డి సతీష్, నాగదేవర బాలాజీ శర్మ, గొలుగూరి వీర్రాఘవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-పెద్దాపురం: పట్టణంలో రోజురోజుకీ ట్రాఫిక్ పెరుగుతోందని, కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి సూచనలతో పెద్దాపురం ఎస్ఐ పోలీస్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాఫిక్ సమస్యలు ఎక్కడ తలెత్తుతున్నాయో ఆయా స్పాట్లు కనుగొన్నామని సీఐ అబ్దుల్ నబి తెలియజేశారు. స్థానిక అంబేద్కర్ భవన్లో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించామని, ఈ కార్యక్రమానికి వ్యాపారులు, వర్తక సంఘం వారు పలువురు పాల్గొని తమ తమ సూచనలు తెలియజేశారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పార్టీ జిల్లా ఆఫీసుకు ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి పత్రాలు

విశాలాంధ్ర-కొత్తపేట: కొత్తపేట నియోజకవర్గంలో ఇదేమిఖర్మ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో 57 గ్రామాల ప్రజల నుండి సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ పత్రాలను (ఐకెయంఆర్ ఫార్మ్స్) అమలాపురంలోని పార్టీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈవాహనాన్ని సత్యానందరావు జెండా ఊపి ప్రారంభించారు. మండల టిడిపి అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ హక్కుదారులకు గుర్తింపు కార్డులు

విశాలాంధ్ర-అంబాజీపేట: మండలంలోని ఇసుకపూడి గ్రామ పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ పథకం కార్య క్రమంలో భాగంగా శని వారం గ్రామ సర్పంచ్ తర పట్ల మోహన్ సింగ్ బాబూ రావు, ఎంపిటిసి మత్తాబత్తుల ప్రశాంత్ కుమార్‌లతో కలిసి ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు ఉపాధి హామీ హక్కుదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఎపివో అడపా వెంకట కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కెయస్ గంగాధర్ పాల్గొన్నారు.

మరిన్ని పతకాలు అందించాలి

విశాలాంధ్ర-అమలాపురం: గత నెల 30న దుబాయ్‌లో జరిగిన ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పురు షుల డబుల్స్‌లో చిరాగ్ శెట్టితో కలిసి భారతదేశానికి బంగారు పతకాన్ని అందిం చిన సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డిని, ఆయన తండ్రి కాశీ విశ్వనాథ్‌ను శనివారం అమలాపురం కలెక్టరేట్‌లో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఘనంగా సన్మానిం చారు. సాత్విక్ సాయిరాజ్ ఎంతోమంది విద్యార్థులకు, క్రీడాకారులకు తన మధురమైన విజయాలతో ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి డాక్టర్ పిఎస్ శర్మ కూడా రెడ్ క్రాస్ తరఫున సాత్విక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, రెడ్ క్రాస్ మెంబర్ నాగేంద్ర పాల్గొన్నారు.

ఆక్రమణలపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-కరప: కరప పదాన కూడలిలో మెయిన్ రోడ్డు పై జామకాయలు, పనస పళ్ళు వ్యాపారం చేస్తు ఇద్దరు మోటార్ సైకిల్ వ్యక్తుల ప్రమాదానికి కారణమైన జామకాయల వ్యాపారి పై చర్యలు తీసుకున్నామని ఎస్సై నౌదు రామకృష్ణ తెలిపారు. కరప మండలం జెడ్ భావారం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు భాస్కరావుకు తృటిలో ప్రమాదం తప్పింది. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆక్రమణ వ్యాపారుల పై కేసులు నమోదు చేశారు.

బీజేపీ ఎంపీపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-కాకినాడ: భారత దేశ మహిళల రేజర్లను లైంగిక దాడులకు గురి చేస్తున్న మతోన్మాద బిజెపి పార్టీ మంత్రి బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తున్న రైజర్లకు మద్దతుగా కాకినాడ జిల్లాలో కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో కాకినాడలో శనివారం ఉదయం ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా జరిగింది. ముందుగా సుందరయ్య భవన్ నుండి ప్రదర్శన ప్రారంభమై ఇంద్ర పాలం అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జె వెంకటేశ్వర్లు, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబాలు మాట్లాడుతూ భారత్ మాతాకీ జై అంటూనే భారతీయ మహిళల ముద్దుబిడ్డల రేజర్లను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న మతోన్మాద బిజెపి పార్టీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేసి, తన మంత్రి పదవి తొలగించి, దేశద్రోహం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. భారతదేశ ప్రతిష్టతను ప్రపంచానికి చాటుతున్న మహిళా రేజర్లపై లైంగిక దాడులకు గురి చేయడం సిగ్గుచేటని, ఈ మత ఉన్మాద బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మహిళలకు రక్షణ కరువైందని, మహిళలపై లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని, వీటిపై ప్రశ్నిస్తున్న మేధావులు, విలేకరులపై దాడులు నిర్వహిస్తున్నదని వారన్నారు. భారతదేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు లైంగిక వేధింపులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, పాలించే అర్హత కోల్పోయిందని, ఈ మత ఉన్మాద బీజేపీ పార్టీని కేంద్రంలో 2024లో అధికారంలో రాకుండా విద్యార్థులు, యువజనలు, మేధవులు, పాత్రికేయ మిత్రులు, ప్రజా సంఘాలు, ప్రజలు, ఐక్యమై బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. ఢిల్లీలో చేస్తున్న మహిళా రేజర్లకు న్యాయం జరిగే వరకు వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని వారన్నారు. ఈ ధర్నా అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియాకి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, టిఎన్టియుసి, ప్రజా సంఘాలు, మహిళా సమైక్య తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడినవారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-ఏలేశ్వరం: మహిళ మల్లయోధులపై లైంగిక దాడులు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ని తక్షణం అరెస్టు చేసి, హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్‌లో సిపిఐఎంఎల్ నాయకత్వంలో మహిళలు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న ఈనాటికి దేశంలో భయంకరమైనటువంటి పరిపాలన కొనసాగిస్తూ హిందువుల పేరుతో మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ కులపరమైనటువంటి అరాచకాలను రెచ్చగొడుతూ మహిళలపై దళితులపై మైనార్టీలపై దాడులు కొనసాగుతున్నాయి అన్నారు. బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకుంటే 2024 లోక్ సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో బిజెపి నష్టపోతామనే ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తం చేసిన ఒలంపిక్ పథకదారులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే బిజెపి కో హటావో - దేశ్ కో బచావో నినాదం ప్రతి భారతీయుడు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో మహిళా రెజ్లర్ల ఆందోళన ప్రపంచ క్రీడాకారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక వాదులు, మహిళా సానుభూతిపరులు మల్లయోధుల ఆందోళనలకు మద్దతు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి పాదాలమ్మ,కందుల వరలక్ష్మి,గుణపువరాలమ్మ, మసిరపు సంకురమ్మ, కందుల నాగలక్ష్మి, పశ్చిమల్ల సుబ్బలక్ష్మి, దుక్క నూకమ్మ తదితరులు తదితరులు ఉన్నారు.

సందడిగా అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ హై స్కూల్లో 1983-84సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని గత స్మృతులు నెమరు వేసుకున్నారు. 40 మంది విద్యార్థులలో 36 మంది కలుసుకున్నారు వివిధ ప్రదేశాలను వివిధ వృత్తులలో స్థిరపడిన ఆ విద్యార్థులందరూ ఒకేసారి కలుసుకోవడంతో వాళ్ల ఆనందానికి అవధులు లేవు. ప్రతి ఒక్కరు పేరుపేరునా పిలుచుకుంటూ ఆప్యాయతను వ్యక్తం చేశారు కొంతమంది ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఆనందం వ్యక్తం చేశారుఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించి ఉపాధ్యాయుల ఆశీర్వచనం పొందారు ఉపాధ్యాయులు సిహెచ్ సీతారామశాస్త్రి సయ్యద్ ఆలీ విజయలక్ష్మి లను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు దేవరపల్లి గట్టు కాశీ విశ్వనాథం సుబ్బలక్ష్మి ఆర్యవైశ్య కళ్యాణ పనులు జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంబటి శ్రీనివాస్ ఈ చిన్ని పసుపులేటి రాధాకృష్ణ గంటా రాంబాబు పట్టెం కాశీ విశ్వనాథం పోలేపల్లి సత్యనారాయణ జాజిమొగ్గల శ్రీను పల్లె బట్ల రవి గ్యాలం సత్యనారాయణ పూర్వ విద్యార్థులు గురువులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలు ప్రజలందరికీ తెలియాలి

విశాలాంధ్ర-అనపర్తి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేదలందరికీ ఏ విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారో ప్రజలందరికీ తెలియచేయవలసిన బాధ్యత వాలంటీర్ల పై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ కళావేదిక ఆవరణలో జరిగిన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, జడ్పీటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, అనపర్తి, మండపేట ఏఎంసీ చైర్మన్లు సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, నియోజకవర్గ, జిల్లా ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షులు మల్లిడి నితిన్ రెడ్డి, పడాల వెంకటరెడ్డి, సర్పంచ్ వారా కుమారి, ధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులు నగదు, ప్రశంసా పత్రాల అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ దేవరపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం లలో మండలం లో మొదటి, రెండు ,మూడు, స్థానాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసా పత్రము ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు ఇచ్చి సత్కరించారు. జిల్లా అధ్యక్షులు గంగాధర జానకిరామరాజు సూర్య చక్రం సీతారామయ్య రాజకుమార్ నాగేశ్వరరావు సత్యనారాయణ సిహెచ్ చంద్రయ్య సత్యనారాయణ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర-దేవరపల్లి: క్రీడలకు ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పరమేశు బయోటెక్ పరిశ్రమ పరిశ్రమ సుమారు 14 లక్షల రూపాయలు నిర్మించిన బాస్కెట్బాల్ కోర్టును ఎమ్మెల తలారి వెంకట్రావు శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఎంపీపీ కె.వి.కె దుర్గారావు సర్పంచ్ కె వీర కుమారి హై స్కూల్ హెచ్ఎం శ్రీలక్ష్మి రవీంద్రనాథ్ ఎం మనోహర్ క్రీడా అధికారులు అభినందించారు.

పేదల ఇళ్లపై అనుచిత వ్యాఖ్యలు తగదు

విశాలాంధ్ర-కొత్తపేట: సీఎం జగన్ పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేక ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు ఇస్తున్న ఇండ్ల స్థలాలపై చేసిన అనుచిత వ్యాఖ్యల నిరసనగా కొత్తపేటలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్, ఎంపీపీ మార్గాన గంగాధర్, జడ్పీటీసీ గూడ పాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్ర రావు, కొత్తపేట అధ్యక్షులు ముసునూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ విళ్ళ రాజు, కొత్తపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సలాది బ్రహ్మాజీ, వైసీపీ నేతలు దంగేటి సుబ్రహ్మణ్యం, కుడుపూడి వెంకటేశ్వరరావు, గొల్లపల్లి స్వరూప్, బెజవాడ నారాయణ, రాయుడు శేఖర్, పితాని రాంబాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గంటన్నర పాటు నిలిచిపోయిన రత్నాచల్

విశాలాంధ్ర-సామర్లకోట: విశాఖపట్నం నుండి విజయవాడకు వెళ్లే రత్నాచల్ ఎక్స్ప్రెస్ శనివారం సాయంత్రం గంటన్నర పాటు సామర్లకోట రైల్వేస్టేషన్ శివారులో నిలిచిపోయింది. విద్యుత్ వైరు తెగిపోవడంతో సమస్య ఏర్పడి రత్నాచల్ ఎక్స్ప్రెస్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాగా విశాఖపట్నం-విజయవాడ మధ్యలో నడిచే పలు రైళ్ల రాకపోకలకు జాప్యం జరిగింది. రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ అందించిన వివరాల ప్రకారం విశాఖపట్నం నుంచి విజయవాడ వెళుతున్న రత్నాచల్ ఎక్స్ప్రెస్ సామర్లకోట రైల్వే స్టేషన్‌ను వదిలిపెట్టిన తర్వాత హుస్సేన్ పురం వద్ద గల వెంకట రామా ఆయిల్ మిల్లు వద్ద ఒకకోతి విద్యుత్ లైన్ పైకి దూకడంతో విద్యుత్ వైరుకున్న జాయింట్ కనెక్షన్ కట్ అయ్యి వైరు తెగిపోయింది. దానితో రైలు అక్కడి కక్కడే నిలిచిపోగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. లోపాన్ని గుర్తించిన రైల్వే అధికారులు సీనియర్ సెక్షన్ ఇంచార్జ్ (ఓహెచ్ఈ) అప్పారావు ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన తెగిన విద్యుత్తు లైనుకు మరమ్మతులు చేపట్టారు. దానికిగాను ఒక గంట 35 నిమిషాలు సమయం పట్టడంతో తదుపరి రత్నాచల్ ఎక్స్ప్రెస్ విజయవాడ వైపు పంపించారు. అయితే ఈ కారణంగా విశాఖపట్నం విజయవాడ వెళ్లే మార్గంలోని పలు రైళ్లు రాకపోకలు జాప్యం జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాగా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ వైరకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు సేవలు అందించిన స్టేషన్ మాస్టర్ రమేష్, సిబ్బందిని పలు అభినందించారు. అయితే ప్రమాదానికి కారణ మైన కోతికి ఎలాంటి ప్రమాదం సంభవించక పోవడం విశేషం.

క్షేత్రస్థాయిలో కచ్చితమైన డేటా అవసరం

విశాలాంధ్ర-కాకినాడ/ అమలాపురం: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అమలులో క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన డేటా అవసరమని. దానికి గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం అమలాపురం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ముమ్మిడివరం అర్బన్, రూరల్ మండలాల గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లుతో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న వ్యత్యాసాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వర్, ముమ్మిడివరం ఎంపీడీవో ఏఎన్ శ్రీనివాస్, ఉమ్మడివరం మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి కిటకిట

విశాలాంధ్ర-ఆత్రేయపురం: కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య ఊహించని రీతిలో పెరుగుతోంది. ప్రతి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడం తెలిసిన విషయమే. అయితే ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం. ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి విశ్వవ్యాప్తం కావడంతో ఇటీవలి కాలంలో శనివారం వస్తున్న భక్తుల సంఖ్య భారీ స్థాయిలో ఉంటోంది.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

విత్తన గుళికల తయారీపై అవగాహన

విశాలాంధ్ర-జగ్గంపేట: మండలంలోని గొల్లల గుంటలో విత్తన గుళికలు తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో రైతులలో సామూహికంగా విత్తన గుళికలు తయారు చేయించారు. విత్తన గుళికలు తయారికి అనుములు, కందులు, మినుములు, పెసలు, జొన్నలు, సజ్జలు, అలసందలు, మొక్కజొన్న, పప్పు శనగ, గోరుచిక్కుడు, చిక్కుడు, గోంగూర, ఉలవలు, బఠాణీలు, బీర, నేతి బీర, సొర, గుమ్మడి, బుడిదగుమ్మడి, పుచ్చ, బెండ, పిల్లి పెసర, కుసుమలు, పొద్దుతిరుగుడు, అవిశ, జీలుగ, జనుము, కాకర, వెల్వెట్ బీన్స్, ఫ్రెంచి బీన్స్ అవసరమన్నారు. ఈపిఎండియస్ నాటడం ద్వారా భూమి సారవంతం అవుతుందని తెలియజేశారు. కె గౌరీ, పడాల రాజేష్, డి ఉమాదేవి, డి లోవ లక్ష్మి గ్రామ రైతులు పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

విశాలాంధ్ర-మామిడికుదురు: మండల పరిధిలోని పాశర్లపూడి లంక గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని వేధింపులకు గురిచేస్తున్న అదే గ్రామానికి చెందిన కాండ్రేగుల శివప్రసాద్ అనే యువకుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నగరం ఎస్ఐ షేక్ జానీ భాష తెలిపారు. ఆ యువకుడు సామాజిక మాధ్యమాల ద్వారా సంక్షిప్త సందేశాలు పంపిస్తూ ప్రేమించమని వేధింపులకు గురి చేయడంతో విద్యార్థిని విషయం తల్లిదండ్రులకి తెలిపింది. దీంతో వారు ఆ యువకుడి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ నగరం పోలీసులకి పిర్యాదు చేశారు.

కేరళ స్టోరీ చిత్రం ద్వారా యువతకి అవగాహన

విశాలాంధ్ర-ముమ్మడివరం: మమ్ముడివరం హిందూ ధర్మ జాగరణ సభ్యులు వారి మిత్రబృందం ఆర్థిక సహకారంతో శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో విద్యార్థులకు కేరళ స్టోరీ సినిమా ద్వారా అవగాహన కల్పించారు. అనేక దుష్టశక్తులు హిందూ అమ్మాయిలు లవ్ జిహాద్ పట్ల అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

టిప్పర్ లారీలు ఢీ

విశాలాంధ్ర-సామర్లకోట: సామర్లకోట, కాకినాడ ఏడిబి రోడ్డు ఉండూరు బ్రిడ్జి జంక్షన్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు టిప్పర్ లారీలు ఢీ కొనడంతో ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద తీరును పరిశీలించి ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా త్వరత గతిన చర్యలు చేపట్టారు.

మట్టి తరలిస్తున్న జేసీబీలు సీజ్

విశాలాంధ్ర-పెదపూడి: వారం రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. శనివారం విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన కథనాలకు స్పందించిన తహసీల్దార్ సుభాష్ మండలంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కైకవోలు వద్ద మట్టిని తవ్వుతున్న రెండు జెసిబిలను దాన్ని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వాటిని సీజ్ చేసినట్లు డిప్యూటీ తహసిల్దార్ ధృవీకరించారు. మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా ఎవరైనా మట్టి తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

తాటి చెట్టు పడి వ్యవసాయ కూలీ మృతి

విశాలాంధ్ర-ఆలమూరు: కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చొప్పెల్లలో భారీ గాలుల వల్ల తాటిచెట్టు మీద పడి ఓ వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన జరిగింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శనివారం మధ్యాహ్నం నుండి ఉరుములు, మెరుపుల, భారీ గాలులతో కూడిన అత్యధిక వర్షం కురియడంతో పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ వర్షం వల్ల సమీపంలోనే ఉన్న విద్యుత్ మోటారు షెడ్లోకి వెళ్ళగా ఆ షెడ్డు పై తాటి చెట్టు పడటంతో అదే గ్రామానికి చెందిన దేగల సత్యనారాయణ (47) మీద పడటంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

మినీ మహానాడు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కాకినాడ: తెలుగు వారి ఆరాధ్య దైవం తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా కాకినాడ జిల్లాలో కాకినాడ సుర్య కళామందిరంలో ది.22-05-2023 తేదీ సోమవారం మధ్యాహ్నం 3:00 గంటల నుండి తెలుగువారి ఆత్మగౌరవానికి వందేళ్లు మినీ మహానాదులి నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న టీడీపి పొలిట్ బ్యూరో, సెంట్రల్, రాష్ట్ర కమిటీ సభ్యులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ జడ్పీ చైర్మన్లు పార్లమెంట్ మెయిన్ కమిటీ, పార్లమెంట్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,రాష్ట్ర అనుబంధ సంఘాల సభ్యులు,మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంఛార్జులు, యూనిట్ ఇంచార్జ్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్‌లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ/వార్డ్ పార్టీ అధ్యక్షులు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొని మినీ మహానాడు కార్యక్రమం విజయవంతం చెయ్యాలని జ్యోతుల నవీన్ పిలుపు నిచ్చారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలోని ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు చేపట్టారు. ధర్మవరం నంది వీధి రామాలయం వద్ద ప్రముఖ సినీనటులు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు అభిమానుల కోలాహలం తీన్మార్ డాన్సులు భారీ మందు గుండు మధ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ డిసిసిబి డైరెక్టర్ ముదునూరి మురళీకృష్ణమరాజు భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. మాజీ సర్పంచ్ పుణ్యమంతుల కామరాజు, మాజీ ఎంపీ టీసీ కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, కొప్పుల చిన్న, ఎం ఏసుబాబు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

అమలాపురం గీతా ఆశ్రమంలో యాగం

విశాలాంధ్ర-అమలాపురం: ఈనెల 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు అమలాపురం ఎర్ర వంతెన వద్ద గల ఈ వేద మాత గాయత్రి దివ్య భవ్య సాధన మందిరం ట్రస్ట్ నందు శ్రీ మహి వరాహ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కోటి గో కరీష (ఆవు పిడకలతో) మహా యజ్ఞం జరుగుతుందని యాగ కర్త కుందుర్తి మహి కిరణ్ శర్మ తెలిపారు. స్థానిక ఎర్ర వంతేన వద్ద గల గీతా ఆశ్రమం నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 14 గో రక్ష దీక్ష యాగములు నిర్వహించమని ఇది 15వ యాగం అని ఆయన తెలిపారు. గోవులు సంచరించే ఈ ప్రాంతంలో ఈ దీక్ష చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కోటి గో రక్ష దీక్షా లు చేపట్టాలని భావిస్తున్నట్లు శర్మ తెలిపారు. మంగళవారం నుంచి ఈ యజ్ఞం ప్రారంభం అయ్యి సోమవారంతో ముగుస్తుందన్నారు. పాత్రికేయుల సమావేశంలో గీతా ఆశ్రమ నిర్వాహకులు ఆకుల బాబీ, శ్రీదేవి, కోకా రాంబాబు, నాగ లక్ష్మీ పాల్గొన్నారు. కరోనా సమయంలో గీతా ఆశ్రమం సభ్యులు చేసిన సేవలు ఎనలేనివన్నారు. నిత్యం అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని నిర్వాహకులు ఆకుల బాబీ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలు మేలు

విశాలాంధ్ర-కాకినాడ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాకినాడ పట్టణ ప్రజలు ఎక్కువమంది ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం ద్వారా కాలుష్య రహిత నగరంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టరు డా కృతికాశుక్లా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (ఎన్ఆర్ఈడీసీఏపీ-నెడ్ క్యాప్) ఆధ్వర్యంలో గో ఎలక్ట్రిక్- గో గ్రీన్ నినాదాంతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనాల ప్రదర్శనను జిల్లా కలెక్టరు డా కృతికాశుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్ ఇలక్కియ, జిల్లా నేడ్ క్యాప్ అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన టూవీలర్, ఫోర్ వీలర్, సైకిల్ ఎలక్ట్రిక్ వాహనాలను కలెక్టరు పరిశీలించి, విద్యుత్‌తో వాహనాల చార్జింగ్ విధానం, ధర, వాహనాల వినియోగం వంటి వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ కలెక్టరు కార్యాలయ ఆవరణంలో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు విద్యుత్ ఆదా, కాలుష్యాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కాకినాడ పట్టణ ప్రజలు ఎక్కువమంది ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం ద్వారా కాలుష్య రహిత నగరంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు అవకాశం ఉందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు సులభ వాయిదాల పద్ధతిలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అంతర్జాతీయ

పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటి నుంచి జూన్ నెల 05 వరకు జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇటువంటి ఎలక్ట్రిక్ వాహనాల ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రాముఖ్యంగా పర్యావరణను కాపాడుకునే విధంగా జిల్లాలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేస్తూ ముఖ్య అంశాలైన పర్యావరణం, విద్యుత్, నీరు, బీచ్ క్లీనింగ్ వంటి అంశాలపై ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలు అందరు భాగస్వామ్యం కావాలని కలెక్టరు కృతికా శుక్లా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డీఆర్వో కె.శ్రీరమణి, జిల్లా నెడ్ క్యాప్ డీఎం. జీ సత్యనారాయణ, ఈఈ పీ. పాండురంగారావు, డెవలప్మెంట్ అధికారులు ఉదయ్, శివ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలకు వైసీపీ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-సామర్లకోట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేక ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఇస్తున్న ఇండ్ల స్థలాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పెద్దాపురం నియోజవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సామర్లకోట ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం సమీపాన ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేనటువంటి పేద వారికి, దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున సుమారు 30 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా "మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపో తుందంటూ' టీడీపీ నేత చంద్రబాబు నాయుడు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను ప్రజలతో పాటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

ముఖ్య మంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజా సంక్షేమాన్ని వ్యతిరేకిస్తే ప్రజాక్షేత్రంలో మనుగడ ప్రశ్నర్ధకం అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణా కృష్ణమూర్తి, సామర్లకోట మండల, ఎంపీపీ బొబ్బరదా సత్తిబాబు, జడ్పీటీసీ గవరసల సూరిబాబు, పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

25న ప్రభుత్వానికి రైతు రాయభారం

విశాలాంధ్ర-రాజోలు: ఎఐకెఎస్ అనుబంధం కౌలు రైతుల సంఘం సమావేశం జంపన ప్రసాద రావు అధ్యక్షతన సఖినేటిపల్లి మండలం అంతర్వేది కర గ్రామంలో చెల్లుబోయిన కేశవశెట్టి ఇంటి వద్ద శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం కో ఆర్డినేటర్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, రాష్ట్ర కౌలు రైతు సంఘం గౌరవ అధ్యక్షులు కేశవ శెట్టి పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కౌలురైతుల సంఘం నిర్మాణం ఉందన్నారు. జిల్లాలో కౌలు రైతులను మూడు విభాగాలు గుర్తించ వలసి ఉన్నదని ఒకటి దేవాదాయ-ధర్మాదాయ భూమి సాగు కౌలు రైతులు, రెండు రైతు వారి భూమి సాగు కౌలు రైతులు, లంక భూమి సాగు కౌలు రైతులు. ఢిపారం పట్టాభూమి, పార్మింగ్ సొసైటీలు రైతులు పైన ప్రభుత్వ సానుకూల దృక్పథం కలిగి రైతు సమస్యల్ని పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా కౌలు రైతుల సంఘం రాయభారం చేయాలని ఆదిశగా జిల్లా కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 25న అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యా లయంలో రిప్రజెంటేషన్ ఇచ్చి అధికారులతో సంప్రదించి, స్థానిక సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీనికి ఏపి రైతు సంఘం పూర్తి స్థాయి సహకారం అందిస్తామని ఏపి రైతు సంఘం జిల్లా కన్వీనర్ సిహెచ్ తాతారావు ప్రకటించారు. అనంతరం కౌలు రైతుల సంఘం కన్వీనర్‌గా నెల్లి బుజ్జి బాబు వ్యవహరించాలని. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్! జమలయ్యని జిల్లాకు ఆహ్వానించి వారి సమక్షంలో భవిష్యత్తు కార్యాచరణను రూపొందించాల్సి ఉందని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో కోటేశ్వరరావు, గేదెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మతి భ్రమించింది:ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కైకలూరు: మతి స్థిమితం కోల్పోయిన చంద్రబాబు ను వెంటనే ఆ పార్టీ శ్రేణులు పిచ్చాసుపత్రిలో చేర్పించి పిచ్చి కుదిరాకా వచ్చి ఎన్నికల ప్రచారం చేయించుకోవాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు హితవు పలికారు. పేదవాడికిచ్చే సెంటు నివేశన స్థలంపై చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన గా కైకలూరు సంత మార్కెట్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అమలుచేస్తున్న ప్రజా సంక్షేమం చూసి చంద్రబాబుకు నిద్ర పట్టడం లేదని నిద్దట్లో కూడా జగన్ జగన్ అని కలవరిస్తున్నాడని అన్నారు. గతంలో ఎవ్వరూ ఎప్పుడూ ఇవ్వని రీతిలో పేదల ఇంటిస్థలాల కొరకు 30 లక్షల పైచిలుకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్న దే నన్నారు. గ్రామాల్లో సెంటున్నర, నగరాలు, పట్టణాలలో సెంటు చొప్పున ఇంటి జాగాలు ఇచ్చి ఇళ్ళు కట్టిస్తుంటే ఓర్వలేక పిచ్చి ప్రేలాపనలు సబబు కాదని అన్నారు. పేద వాడికి ఇచ్చే సెంటులో ఏమి కడతారు సమాధి కట్టుకోడానికి సరిపోతుంది అని అనడం పిచ్చికి పరాకాష్ట అన్నారు. అమరావతి లో 50 వేలకు పైబడి పేద బడుగు బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే తమ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందనే దుగ్ధ మనసులో పెట్టుకుని అక్కడి వారిని రెచ్చగొట్టి సుప్రీంకోర్టుకు పంపారని సుప్రీం తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చేసరికి జీర్ణించుకోలేక ఇటువంటి దిగజారుడు వ్యాఖ్యలకు దిగారని అన్నారు. పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రి చేసిన

వ్యక్తి మాట్లాడవలసిన మాటలు ఇవేనా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇప్పటికైనా టీడీపీ శ్రేణులు తమ నాయకునికి పిచ్చి కుదిరించి ప్రజల్లోకి పంపితే బాగుంటుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు అడివి వెంకట కృష్ణమోహన్, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, రామిశెట్టి సత్యనారాయణ, జడ్పీటీసీ కురేళ్ల బేబీ, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఏ.ఎం.సి చైర్మన్ దండే పుష్పలత, కైకలూరు సర్పంచ్ డి. ఎం.నవరత్న కుమారి, వైస్ ఎంపిపి మహ్మద్ జహీర్, జయమంగళ కాసులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మలో 40 వేల సమస్యలు నమోదు

విశాలాంధ్ర-పోడూరు: పోడూరు మండలంలో పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని 8 గ్రామాలలోటీడీపీ నిర్వహించిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజల నుండి 40 వేల సమస్యల వరకూ నమోదు చెయ్యటం జరిగిందని మండల టీడీపీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు తెలిపారు. టిడిపి నాయకులు జిన్నూరులో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు పిలుపు మేరకు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా తిరిగినప్పుడు మహిళలు, వృద్ధులు, యువత ఎన్నో సమస్యలు తమ ముందుకు తె చ్చారన్నారు . పోడూరు మండలంలో పాలకొల్లు నియోజకవర్గంకు సంబంధించిన ఎనిమిది గ్రామాలలో సుమారుగా 6000 సమస్య పత్రాలు ప్రజల చేత పూర్తి చేయబడ్డాయని , ప్రతి పత్రంలోనూ సుమారుగా 5 నుంచి 8 సమస్యలు నమోదు అయ్యాయన్నారు. వీటిని టిడిపి కేంద్ర కార్యాలయంకి పంపించి రాబోయే ఎన్నికల్లో ఈ సమస్యలకు సంబంధించి పరిష్కారాలను ప్రజల ముందు ఉంచే విధంగా టిడిపి కృషి చేస్తుందని అన్నారు, ప్రభుత్వం పెంచిన గ్యాస్ విద్యుత్ ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మైగాపుల శ్రీను, భూపతిరాజు సత్యనారాయణ రాజు , దాసరి రత్నరాజు, పాలవలస తులసి రావు, కుక్కల సత్యనారాయణ, ఎల్లమెల్లి వెంకటరావు, గుబ్బల శ్రీరామ్, కుక్కల మునిందర్ రావు, తెలుగు యువత అధ్యక్షులు జడ్డు సూరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతతో ఇబ్బందులు

విశాలాంధ్ర-కాళ్ళ: కాళ్ళ మండలంలో వేసవి కాలంలో అప్రగటిత విద్యుత్ కోతల వల్ల ప్రజలు , ఆక్వా రైతుల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉండి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ జుత్తుగా. నాగరాజు అన్నారు. దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు , కాళ్ళ మండల అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు ఆధ్వర్యంలో కాళ్ళ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేసారు.. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు, ఎంఆర్ఓ కాళ్ళ వారికీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ పెరిగిన ఉష్ణోగ్రతలకు తోడూ అప్రకటిత కరెంట్ కోతల వల్ల ప్రజలు అల్లాడుతున్నరని వినియోగానికి తగ్గట్టుగా విద్యుత్ ను సమకూర్చుకోవటంలో పాలకులూ ,అధికారులు విఫలమయ్యారని, వైసీపీ ప్రభుత్వనికి పాలనపై ఆగాహన లేక , అధికారులపై పట్టు లేక రాష్ట్రానికి ఈ దుస్థితి పట్టించారని అన్నారు. ఉండి నియోజకవర్గం లో వేళాపాళా లేకుండా కరెంట్ కోతలను విధించటం, గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావటం వల్ల ఇంట్లో ఉంటే ఉక్కపోత, బయటికి వెళ్తే వడగాల్పులతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. కరెంట్ లేకపోతే పిల్లలు , వృద్ధుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు.. వేసవికాలంలో విద్యుత్ వాడకం ఎక్కువ ఉంటుందన్న విషయం ప్రభుత్వానికి , అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వేసవికాలం

సమీపిస్తున్న సమయంలో ఒక్కసారి కూడా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీపై సమీక్షలు నిర్వహించలేని దుస్థితిలో ఉండటం ప్రజల దౌర్భాగ్యమని. విద్యుత్ కోతలతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, సర్ చార్జీల పేరుతో పాటూ వివిధ రకాలుగా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ముక్కుపిండి వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ నిరంతర విద్యుత్ సరఫరా చేయటం పై లేదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అంతరాయాలను నిలువరించకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాళ్ళ మండల ఉపాధ్యక్షులు గడి రాము, ప్రధాన కార్యదర్శులు ఇర్రింకి జగన్, అరిటాకుల సత్యనారాయణ , ఆరేటి దిలీప్, నిమ్మకాయల సాయి , కోటికలపూడి శివకృష్ణ , గ్రామాధ్యక్షులు నూకల భోగేంద్ర, లింగేశ్వర రావు, కట్టా సతీష్, కోడెటి సాయి తరుణ్, రైతులు ఆరేటి సత్యం, కొల్లి లక్ష్మణ్, గనిశెట్టి సురేష్, గనిశెట్టి ప్రసాద్, నరహరిశెట్టి నరసింహ, జనసేన నాయకులు సైనికులు, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

పునర్వినియోగానికి వీలుగా ప్లాస్టిక్ వస్తువులు

విశాలాంధ్ర-తిరువూరు: పునర్వినియోగానికి వీలుగా ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయాలని తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. స్థానిక 4వ సచివాలయం పరిధిలోని 9వ వార్డులో మన ప్రకృతిలో మనకు కనిపించే ప్రతి వస్తువు తిరిగి ఉపయోగపడే ఆర్ఆర్ఆర్ 'రెడ్యూస్ రీయూస్ రీసైకిల్' పద్ధతులను వార్డు ప్రజలకు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, పుస్తకాలు, అట్టలు, కాగితాలు బట్టలు, గుడ్డలు చెప్పులు బూట్లు పారిశుధ్య కార్మికులకు అందజేయాలని, వీటిని తిరిగి రీసైకిలింగ్ చేసి ప్రజలకు ఉపయోగపడే వస్తువులుగా వినియోగించ బడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ మూడు దుర్గారావు, సచివాలయ అడ్మిన్ వెంకటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ వాడపల్లి రమేష్ బాబు, వెల్ఫేర్ సెక్రటరీ హేమలత పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన ఉర్దూ అకాడమీ సభ్యురాలు నజరానా

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలి నూతన సభ్యురాలిగా నియమితులైన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకురాలు, అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లికి చెందిన షేక్ దిల్షాద్ నజరానా వైఎస్ఆర్ సీపీ కేంద్రం కార్యాలయం - తాడేపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై విశ్వాసంతో రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలిలో సభ్యురాలిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహనరెడ్డి గారికి, సజ్జల రామకృష్ణారెడ్డి గారికి నజరానా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జగన్మోహనరెడ్డి తనకు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని ఉర్దూ అకాడమీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కృషి చేస్తానని నజరానా తెలిపారు. నజరానాను రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలి సభ్యురాలిగా నియమిస్తూ సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎండీ ఇంతియాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

సీఎం జగన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : బందర్ ప్రజల చిరకాల వాంఛ అయిన బందర్ పోర్టు నిర్మాణం చేపడుతున్న శుభతరుణంలో ప్రారంభోత్సవాన్ని విచ్చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌డ్డికి సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మచిలీపట్నంలో పోర్ట్ అభివృద్ధికి కృషి చేస్తున్న పేర్ని వెంకట్రామయ్య (నాని)కి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మచిలీపట్నం పోర్ట్ నిర్మాణం పేరుతో మూడుసార్లు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పోర్టు నిర్మాణం జరుగుతున్న తీరు అభినందించదగ్గ విషయమని, పోర్ట్‌ని పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు.

సినీస్వరాలజల్లు చిత్రగీతాల హరివిల్లు

విశాలాంధ్ర-విజయవాడ (కల్చరల్) : మోహన కృష్ణ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం హాలులో జరిగిన చిత్ర గీతాల హరివిల్లు శ్రోతలపై సినీ స్వరాల జల్లు కురిపిస్తూ సాగింది. సంస్థ అధ్యక్షురాలు బి లక్ష్మీబాయి నేతృత్వంలో మోహనకృష్ణ నాయక్ పర్యవేక్షించారు. సంస్థ కార్యదర్శి ఆశయ్య కార్యక్రమ నిర్వహణ చేశారు. గాయనీ గాయకులుగా కృష్ణకుమారి, సువర్ణలక్ష్మి, రూప సత్యశ్రీ, శివనాగలక్ష్మి, కృష్ణసింధు, రసూల్ బాబు, రామశంకరరావు, ఆశయ్య, రైల్వే శ్రీనివాస్, నాయక్‌లు నాటి నేటి చిత్రాలలో పి సుశీల, ఎస్ జానకి, చిత్ర, ఘంటసాల, కజె ఏసుదాస్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, నాగూర్ బాబులు పాడిన ఆణిముత్యాల వంటి పాటలను రస రమ్యంగా పాడి శ్రోతల మదిని పులకింపచేశారు. వ్యాఖ్యాతగా డాక్టర్ ఎల్ రామతీర్థ వ్యవహరించారు.

మినీ డయాలిసిస్ కేంద్రం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-ఎ కొండూరు: ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని ఎ కొండూరు గ్రామంలో ప్రాథమిక వైద్యశాల వెనకనున్న ఆయుష్ భవనం నందు శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణ నిధి కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమం అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసినా సమావేశ మందిరంలో లో వారు మాట్లాడుతు గత కొంతకాలంగా ఈప్రాంత ప్రజలు కిడ్నీ వ్యాధుల తో ఇబ్బందులు పడుతున్నారు అని రాష్ట ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా ఒక వైద్య బృందాన్ని పంపి ఈ మండలంలో గిరిజనులు పడుతున్న కిడ్నీ వ్యాధులపై సమగ్ర నివేదికను తీసుకొని కిడ్నీ బాధితులకు అవసరమైన మందులను డయాలసిస్ చేయించుకోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లే వారికి అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా ఈ ప్రాంత నీటిలో సిలికా శాతం ఎక్కువ ఉండటంతో ఈ నీటిని తాగడం వల్ల కూడా కిడ్నీ వ్యాధులు ప్రబలుతాయని ఆర్డబ్ల్యూఎస్ అధికారుల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఉన్న 21 పంచాయతీలకు కృష్ణా జలాలను అందించాలని లక్ష్యంతో ముందుగా గ్రామాల్లో ట్యాంకులను ఏర్పాటు చేసి ఆ ట్యాంకుల్లో శుద్ధమైన కష్టా జనాలను ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా అందించడం జరుగుతుందని వారన్నారు కిడ్నీ బాధితులు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్యా ఆరోగ్య శాఖ ఎప్పటికప్పుడు కిడ్నీ వ్యాధిగ్రస్తుల కు రక్త పరీక్షలు నిర్వహించి క్రియాటిన్ హెచ్చుతగ్గులను చూసుకుంటూ వారికి అవసరమైన మందులను ఉచితంగా మండల ప్రాథమిక వైద్యశాలలోని అందిస్తున్నామని అన్నారు ఇకమీదట ఈ మండలంలో ఉన్న చుట్టుపక్కల ప్రాంతాలు వారు కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేదని మండలంలోని డయాలసిస్ సెంటర్ ను లకలపడం జరిగిందని కిడ్నీ డయాలసిస్ బాధితులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారన్నారు అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి శాశ్వత పరిష్కారం దిశగా శుద్ధ కృష్ణ జలాలను త్రాగునీరుగా అందిస్తామన్నారు.

పాలిసెట్‌లో ఆదిత్యకు స్టేట్‌ఫస్ట్ ర్యాంకు

విశాలాంధ్ర-కాకినాడ: రాష్ట్రప్రభుత్వం శనివారం విడుదల చేసిన పాలిసెట్ ఫలితాల్లో ఆదిత్యస్కూలు విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 15మంది విద్యార్థులు ప్రథమస్థానం సాధించినట్టు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్ శేషారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ విద్యార్థి గోనెల్ల శ్రీరామశశాంక్ 120మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటిర్యాంకు సాధించాడన్నారు. గతం నుంచి ఇప్పటివరకు పాలిసెట్‌లో ఏడుసార్లు రాష్ట్రస్థాయిలో ప్రథమర్యాంకులు సాధించడం ఆదిత్య విద్యాసంస్థలకే గర్వకారణమన్నారు. పాలిసెట్‌లో ఎర్ర లక్ష్మీకీర్తన 119మార్కులు, అందే శివకార్తీక 119, కంచర్ల సాయిశ్రీహిత 119, కొవ్వూరు ప్రసన్నకుమార్ 119, గొల్లపల్లి రోషిని 119, కాకి అనన్యకు 119 మార్కులు, తంగెళ్ల స్వాతి 119 మార్కులు సాధించి వరసగా 16,25,37ర్యాంకులు కైవసం చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అధ్యాపకబృందాన్ని శేషారెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కృష్ణదీపక్‌రెడ్డి, డైరెక్టర్ శృతి, శ్రీనగర్‌స్కూలు ప్రిన్సిపల్ టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అందిస్తున్న ఘనత జగన్‌దే

విశాలాంధ్ర-కిర్లంపూడి: దేశంలో ఎక్కడా లేనివిదంగా మన రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను తీసుకు వచ్చి ప్రజలకు నేరుగా ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమాభివృద్ధి పాలనను ప్రజల ఇళ్ల వద్దకు తీసుకువెళ్లడంలో వాలంటీర్ల పాత్ర వెలకట్టలేనిదని ఎమ్మెల్యే చంటిబాబు అన్నారు. ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి అమలు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు నేరుగా వెళ్లి అందిస్తున్న వాలంటీర్లను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కిర్లంపూడి మండలంలో 430 మంది వాలంటీర్లు ఉండగా 396 మందికి సేవామిత్ర, 5 గురు వాలంటీర్లకు సేవారత్న అవార్డులు అందచేశారు. ఎంపిపి తోట రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బొడ్డేటి గణపతి, కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, దోమాల గంగాధర్, ఎంపిడిఓ బి సతీష్ బాబు, ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, బిళ్ళకుర్తి నాగమణి, సంఘన వెంకటేశ్వరరావు, పెనగంటి రాజేష్, శరకణం సంతోష్, యల్లపు నానాజీ, శెట్టి సోమరాజు, ఒలేటి రాజు, గరగ గోవిందు, ఉరదాసు రాజు, పలువురు ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ మూడో సెమిస్టర్ ఫలితాల్లో దీప్తి ప్రభంజనం

విశాలాంధ్ర-మామిడికుదురు: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నూతనంగా ప్రవేశపెట్టిన ఆంగ్లమధ్యమం విద్యా విధానంలో తొలి బ్యాచ్‌కు చెందిన మూడో సెమిస్టరు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డివివి సత్యనారాయణ చెప్పారు. రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ విద్యాలయం శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ విద్యార్థులు కోనసీమలోనే అగ్ర స్థానంలో నిలిచారన్నారు. అంతేకాకుండా బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఉమ్మడి తూర్పు గోదావరిలోనే అత్యుత్తమంగా 95.45 శాతంతో ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. బీఎస్సీ (ఎంపీసీఎస్) విభాగానికి చెందిన , ఎమ్ తేజస్వి, ఎమ్‌ఈసీఎస్ విద్యార్థినిలు నార్ని వందన లీలా దుర్గ, గూటం దివ్య 9.8 గ్రేడ్ పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. అలాగే బీఎస్సీ ఎంపీసీఎస్ విద్యార్థులు మొల్లేటి తేజస్వి, బొలిశెట్టి ఈశ్వరి దుర్గ 9.7 గ్రేడ్‌తో ద్వితీయ స్థానం, నల్లి అక్షిత, కదలి రాజశ్రీ 9.6గ్రేడ్ పాయింట్లతో తృతీయ స్థానంలో ఉన్నారన్నారు. అలాగే జి దుర్గానాగశ్రీ, జివైవి సత్య, కె రోహిణి, కట్టా శివ కుమార్ 9.5, ఎడిడి భవాని, కెకె సింధు 9.4గ్రేడ్‌లతో పాటుగా మరో 15 మంది 9గ్రేడ్ పాయింట్లు దాటి మార్కులు పొందారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులకు కూడా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సబ్జెక్ట విభాగాధిపతులు మోకా రంగారావు, వాసంశెట్టి నాగరాజు, కోడూరి వెంకటేష్, యాలంగి రవికుమార్, డాక్టర్ వైవిఎస్ ప్రసాద్, బి సృజన, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-గణపవరం: ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు జన్మదిన వేడుకను పురస్కరించుకుని శనివారం చర్చిలో ప్రార్థనలు చేసి మండల కేంద్రమైన గణపవరం గ్రామంలో గవర్నమెంట్ హాస్పిటల్, జగన్నాథపురం, ఇందిరమ్మ కాలనీ ఏరియాలలో సుమారు 200 మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేసి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన్న రత్తయ్య, నియోజకవర్గ జనసేన నాయకులు వంగా రఘు, మాజీ వైస్ ఎంపీపీ తోట శ్రీను, నిడమర్రు మండల అధ్యక్షులు నిమ్మల దొరబాబు, నియోజకవర్గ ఐ.టి వింగ్ కో ఆర్డినేటర్ అయితం ప్రసాద్, జనసేన నాయకులు తానేటి జోగేశ్వరావు, కోటి శ్రీను, గోలి సాయి, వడ్డి వెంకట్, పాల పనని, వంగా సూరన్న, తోట పవన్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధర్మరాజు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్, దాత, ఉంగుటూరు నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్స మట్ల ధర్మరాజు పుట్టినరోజు ఆదివారం సందర్భంగా ముందస్తుగా శనివారం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉంగుటూరులో ఉపాధి హామీ కూలీలకు పుచ్చకాయలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అలాగే జాతీయ రహదారి పక్కన ఉన్న చలివేంద్రంలో ప్రయాణికులు వాహనదారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భీమడోలు ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు జనసేన నాయకులు అందజేశారు. పడాల వృద్ధాశ్రమంలో ధర్మరాజు పేరిట జనసేన నాయకులు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. గణపవరంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వంగా రఘు, పి వాసు, బాసిరాజు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సినీసంగీత విభావరి

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): గాంధీనగర్‌లోని కౌతాపూర్ణానందం కళావేదికలో శనివారం జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రణవి మ్యూజికల్ అకాడమి ఆధ్వర్యంలో సినీ సంఘీత విభావరి జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా దేవిడ్‌రాజు, స్వాతి, చింతకాయల చిట్టిబాబు, వీరభద్రరావు, చీదెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ సినిమాల్లోని పాటలు పాడి వినిపించారు. ముందుగా యువగాయకుడు అయ్యప్పన్ సాయికృష్ణ పుట్టినరోజు సందర్భంగా సప్తస్వరాల యువగానరత్న బిరుదుతో సత్కరించారు.